క్లుప్తంగా

భరోసా సభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

అర్వపల్లి : బీఎస్పీ ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజవర్గ ఉపాధ్యక్షురాలు కమటం శోభ, మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు బుధవారం అర్వపల్లిలో భరోసా సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే భరోసా సభకు బీఎస్పీ అధినేత్రి, మాజీ సీఎం మాయావతి హాజరవుతున్నారని చెప్పారు. ఈ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శతకోటి కోటేష్, జీడి వెంకన్న, చెరుకుపల్లి ప్రశాంత్, గుండెబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండలపరిధిలోని తాళ్లసింగారం సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 11 కేవీ విద్యుత్ లైన్‌లో చెట్ల కొమ్మలను తొలగించడం కోసం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు ట్రాన్స్‌కో సిబ్బందికి సహకరించాలని కోరారు.

గీతకార్మికులకు బీమాపై హర్షం

నూతనకల్ : గీత కార్మికులకు తక్షణమే బీమా అమలు చేయాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యానాల వెంకట్‌రెడ్డి, మద్దెల రాంమూర్తి, ఉప్పలయ్య, వీరయ్య పాల్గొన్నారు.

నీరా కేఫ్ ప్రారంభంపై..

నూతనకల్ : నీరా కేఫ్ ప్రారంభించడంపై గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నీరా కేఫ్ ప్రారంభించి సీఎం కేసీఆర్ గీత కార్మికుల అభివృద్ధికి తోడ్పాటు అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులుసు లింగమల్లయ్య, మల్లేష్, నారాయణ, రవి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం చేస్తున్న వెంకటేష్ స్నేహితులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన మంత్రి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. కాగా అతడితో ఏపూర్ గ్రామంలో 2005- 2006 సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు వెంకటేష్ కుటుంబానికి బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. వెంకటేష్ కుమార్తె శ్రీ తేజ పేరు మీద పోస్టాఫీస్‌లో 49 వేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అదేవిధంగా 11 వేల రూపాయలు సుకన్య సమృద్ధి యోజనలో జమ చేశారు. ఈ సందర్భంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పోస్టాఫీస్ పుస్తకం, సుకన్య సమృద్ధి యోజనకు సంబంధించిన పత్రాలను వెంకటేష్ భార్య హరితకు, కుమార్తె శ్రీ తేజకు అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ స్నేహితులు కస్తూరి నాగరాజు, గోదల లింగయ్య, వరికుప్పల సైదులు, మండాది కరుణ, గుండ్లపల్లి బాలకృష్ణ,షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ముగిసిన సొడమ్మ జాతర



ఆలయం వద్ద భక్తుల రద్దీ

అర్వపల్లి : కోడూరులో రెండేళ్లకోసారి జరిగే సొడమ్మ జాతర బుధవారం ముగిసింది. జాతరకు ఈసారి భక్తుల సంఖ్య పెరిగింది. అకాల వర్షాలు పడినప్పటికి భక్తులు సుదూర ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయానికి పంచలోహ మకరతోరణం అందజేత

నడిగూడెం : రత్నవరంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కోదాడ పీఏసీఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్- శ్రీలత దంపతులు రూ.50 వేల విలువ గల పంచలోహ మకర తోరణాన్ని బుధవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, ధర్మకర్త కీసర లలితారెడ్డి, సర్పంచ్ పగడాల పద్మప్రభాకర్‌రెడ్డి, కాసాని శ్రీనివాసరావు, సోమ శ్రీనివాసరావు, వినయ్‌వర్ధన్, పాలంపల్లి రాజు పాల్గొన్నారు.

వన నర్సరీలకు వడగళ్ల దెబ్బ

- ఈదురుగాలులు, వడగళ్ల వానకు ధ్వంసమైన మొక్కలు
- కూలిపోయిన నర్సరీల దిమ్మెలు, గేట్లు
- కొట్టుకుపోయిన షేడ్‌నెట్‌లు



కుంచమర్తిలో ధ్వంసమైన నర్సరీ దిమ్మెలు, గేటు



గాలికి పడిపోయిన షేడ్‌నెట్‌లు

అర్వపల్లి : ఇటీవల వచ్చిన ఈదురుగాలులు, వడగళ్ల వర్షాలకు జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని చాలా గ్రామాల్లో వన నర్సరీలు దెబ్బతిన్నాయి. నర్సరీలకు ఏర్పాటు చేసిన షేడ్ నెట్లు, నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లోని నర్సరీల్లో గేట్లు, దిమ్మెలు, ట్యాంకులు ధ్వంసమయ్యాయి.

దాదాపు 90వేల మొక్కలు ధ్వంసం..

జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో 17నర్సరీలను ఏర్పాటు చేశారు. వీటిల్లో 1.80లక్షల మొక్కలను పెంచుతున్నారు. అయితే ఇటీవల వచ్చిన ఈదురుగాలులు, వడగళ్ల వర్షానికి నర్సరీలు మొత్తం ధ్వంసమయ్యాయి. ప్లాస్టిక్ సంచులు పగిలిపోయి మొక్కలు పాడయ్యాయి. తిమ్మాపురం, కొమ్మాల, వేల్పుచెర్ల, అడివెంల, కుంచమర్తి తదితర గ్రామాల్లో నర్సరీలు నామరూపాలు లేకుండా పోయాయి. అన్ని నర్సరీల్లో షేడ్‌నెట్‌లు, మొక్కలు పాడయ్యాయి. ఇప్పుడిప్పుడే మొక్కలు ఏపుగా ఎదుగుతున్న సమయంలో వడగళ్ల వర్షం తీవ్ర నష్టం కలిగించింది. ఈ ఈదురుగాలులకు సుమారు 90వేల మొక్కలు ధ్వంసమైనట్లు ఉపాధిహామీ అధికారులు అంచనా వేశారు. దెబ్బతిన్న మొక్కల స్థానంలో కొత్త మొక్కలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

షేడ్‌నెట్ దెబ్బతిన్నది



అకాల వర్షాలు, వడగళ్లతో అర్వపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వననర్సరీ ఇప్పటికే మూడు సార్లు దెబ్బతింది. గాలికి షేడ్‌నెట్‌లు పాడవ్వగా కొన్ని మొక్కలు ధ్వంసమయ్యాయి. తిరిగి షేడ్ నెట్ ఏర్పాటు చేస్తున్నాం.

\- మాగి నాగయ్య, పంచాయతీ కార్యదర్శి, అర్వపల్లి

ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తున్నాం



ఇటీవల పడిన వడగళ్ల వర్షం, ఈదురుగాలులకు మండలంలోని వననర్సరీలకు తీవ్ర నష్టం ఏర్పడింది. గాలులకు 17నర్సరీలలో 90వేల వరకు మొక్కలు పాడయ్యాయి. అలాగే నర్సరీల షేడ్‌నెట్‌లు కొట్టుకుపోయాయి. కొన్నిటికి గేట్లు, దిమ్మెలు విరిగిపోయాయి. నష్టం నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తున్నాం.

\- సీహెచ్.ఉపేందర్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, ఏపీఓ

సంపూర్ణ మహిళా సమ్మాన్ సేవింగ్స్ గ్రామంగా గొట్టిపర్తి



మహిళలకు సమ్మాన్ సేవింగ్స్ ఖాతాల పత్రాలను అందజేస్తున్న డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్

తుంగతుర్తి : మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో బుధవారం పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ మేళాలో సూర్యాపేట డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గొని సురేష్‌గౌడ్ పాల్గొని గొట్టిపర్తి గ్రామాన్ని డివిజన్‌లోనే మొదటి సంపూర్ణ మహిళా సమ్మాన్ సేవింగ్స్ గ్రామంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక తపాలా ఉద్యోగి సంతోష్ ఒక్కరోజులోనే 162 మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలను తెరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం మురళీకృష్ణ, ఎంవో ఆంజనేయులు, మహిళలు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ నిరుపేదలకు వరం



రామన్నగూడెంలో కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ వీరప్రసాద్

అర్వపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. బుధవారం రామన్నగూడెంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ పీరమ్మ, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఓర్సు వెంకన్న, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పొట్టిపాక సైదులు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ. హమీద్, కర్నాటి మురళి, రమావత్ భీముడు, కంచర్ల పాండు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామ శివారులో మచ్చ సైదులుకు చెందిన పాడిగేదె మేతకోసం వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగిలాయి. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ పాడిగేదె రూ. 50వేల విలువ చేస్తుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

మహాజనుల రాజ్యాధికారమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎర్ర వీరస్వామి మాదిగ

చివ్వెంల : మహాజనుల రాజ్యాధికారమే మంద క్రిష్ణ మాదిగ లక్ష్యమని మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎర్ర వీరస్వామి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ పిలుపు మేరకు మిషన్ 50 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని అక్కలదేవిగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్ల సాధన కోసం ఐకమత్యంగా పోరాడాలని సూచించారు. వర్గీకరణ సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంగల ప్రభాకర్, రాంబాబు, వినోద్, పడిశాల అనిల్, వీరబాబు, రవి, బొడ్డు విజయ్ కుమార్, సాయి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి, ధ్వజస్తంభానికి జలాభిషేకం



పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామంలో బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు



చివ్వెంల : భూమి పూజ నిర్వహిస్తున్న మారినేని సుధీర్‌రావు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు బుధవారం జలాభిషేకం నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీగణపతి ఒంటి వాహన, నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ధ్వజ స్తంభం, బొడ్రాయిలకు భక్తులు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో బలిహరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు గుర్రం అమృతారెడ్డి, ఉప సర్పంచ్ బిజిగ గోపి, కీర్తి వెంకట్రావు, కొండమీది వెంకన్న, చింత రాంబాబు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో జూన్ 1, 2 తేదీల్లో నిర్వహించే బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలకు బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, సర్పంచ్ బోయిళ్ల క్రిష్ణ, ఎంపీటీసీ కోడి బండ్లయ్య, గ్రామస్తులు శివరాత్రి క్రిష్ణ, భార్గవి, యల్లమ్మ, రాణి, బాలక్రిష్ణ, అనిల్, ఉపేందర్, ముద్ద వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొలతలు లేకుండా కూలి చెల్లించాలి



లింగాలలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్ : ఉపాధి హామీ పథకంలో కూలీలకు కొలతలు లేకుండా రోజు కూలి రూ.600 చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం లింగాల గ్రామంలో ఉపాధి హామీ కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూలీలకు 200రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంట్లు, పనిముట్లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, శ్రీకాంత్, మధు, ఇంజమూరి వెంకన్న, సుకన్య, గురువమ్మ, సైదమ్మ, పుల్లమ్మ, కోటయ్య, సుక్కమ్మ, వెంకయ్య పాల్గొన్నారు.

దళితబంధుపై న్యాయ విచారణ జరపాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి : మండలంలో దళిత బంధు పథకంపై న్యాయ విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడెం రామచంద్రయ్య డిమాండ్ చేశారు. బుధవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళిత బంధు ప్రాజెక్టులో లబ్ధిదారుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు కొల్లగొట్టారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి లబ్ధిదారులకు డబ్బులు తిరిగి చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.రవికుమార్, మల్లెపాక సాయిబాబా, యాదగిరి, దీన్‌దయాళ్, సాగర్, చిరంజీవి, సోమన్న పాల్గొన్నారు.

డ్యాన్స్ శిక్షణ ప్రారంభం

అర్వపల్లి : వేసవి సందర్భంగా స్థానిక విజ్ఞాన్ ఉన్నత పాఠశాల ఆవరణలో రుద్ర డ్యాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో నిర్వహించే డ్యాన్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. బుధవారం అర్వపల్లిలో డ్యాన్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సినీ కొరియోగ్రాఫర్ కుంభం మహేష్, అంకిరెడ్డి యోగి, తంతెనపల్లి లోకేష్, భార్గవ్, నరేష్, ప్రభు, శ్రీకాంత్, లక్ష్మణ్, గణేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

14న గంగదేవమ్మ జాతర

నాగారం : నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో ఈ నెల 14న నిర్వహించే గంగదేవమ్మ జాతరను విజయవంతం చేయాలని యాదవ సంఘం అధ్యక్షుడు మైదం నారాయణ యాదవ్ కోరారు. గంగదేవమ్మ జాతరను పురస్కరించుకొని బుధవారం పసునూర్ గ్రామంలో జలబిందెలతో వెళ్లి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఉప్పుల లింగయ్య, వెంకన్న, ఉప్పుల సైదులు, రెడ్డబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

మునగాల : మునగాల మండలంలోని జగన్నాథపురం గ్రామంలో బుధవారం సీపీఎం గ్రామ శాఖ, సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ, హమాలీ, రైతు సంఘం నాయకులు షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, ఖాజాబీ, భూతం వెంకన్న, వీరబాబు, నబీసాహెబ్, నాగుల్‌మీరా, బుచ్చాలు, మోహన్‌బాబు, కొమరయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన



తిరుమలగిరిలో నిరవధిక సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు



తుంగతుర్తిలో వంటావార్పు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నాగారం : వర్ధమానుకోటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మౌనదీక్ష చేస్తున్న జేపీఎస్‌లు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, యాకూబ్‌రెడ్డి, కిరణ్, సరళ, భీమ్‌జా, సరిత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల వంటావార్పు

తుంగతుర్తి : తమ ఉద్యోగాలను క్రమద్ధీకరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం 6వ రోజు కార్యదర్శులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు సోముల జగదీశ్, వెంకటలక్ష్మి, కృష్ణ, నజీర్, భీమారెడ్డి, శ్రీధర్, నవీన్, దత్తు, శ్వేత, శ్రీకాంత్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నూతనకల్ : తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు గంగరాజు, మధు, ఉమేష్, వినోద, శృతి, సత్యవతి, వెంకన్న పాల్గొన్నారు.

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

పెన్‌పహాడ్ : ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్, దివ్యభారతి, రాజేష్, సంజయ్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జేపీఎస్‌లు, ఓపీఎస్‌లను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నెహ్రూనాయక్, నారాయణమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, శ్రీనివాసరాజు, లింగయ్య, మహాలక్ష్మి, ఫర్హాన, కావ్య, మాధవిక పాల్గొన్నారు.

చివ్వెంల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు గ్రామ పంచాయతీ కార్మికులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పుల బక్కయ్య, అశోక్, మధు, రజిని, రమణ, శ్రీకాంత్, సైదులు, బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్రిష్ణ, రాంబాబు, జానయ్య, వీరమ్మ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని చేస్తున్న నిరసన సమ్మె బుధవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు బుధవారం చేతులకు మెహందీ పెట్టుకొని వినూత్న నిరసన తెలియజేశారు. ఈ నిరసనలకు చందుపట్ల సర్పంచ్ కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డిగూడెం సర్పంచ్ బర్పటి ఉపేందర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాతి రమేష్, మంగ, గంట మహేష్, రేసు తరుణ్, ఉమ, లలిత, పుష్ప, తేజశ్రీ, విజయేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద మౌనదీక్ష

నాగారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం 6వ రోజు వర్ధమానుకోట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్‌లు కట్టుకొని మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము అరుణ్ మాట్లాడారు. కార్యదర్శులను క్రమద్ధీకరించి, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లుగా మార్చాలని అన్నారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు శోభన్, వీరేందర్, భవాని, శ్రీనివాస్, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : వంటావార్పులో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నూతనకల్ : ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు



చివ్వెంల : పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న పంచాయతీ కార్మికులు



అర్వపల్లిలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తుంగతుర్తి : అన్నారం గ్రామానికి చెందిన సూదిని విజయలక్ష్మికి రూ.24,000 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆ చెక్కును బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, పరమేష్, రవి పాల్గొన్నారు.

నాగారం : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన పి.సైదమ్మకు రూ.15,000, డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన రావుల లింగమ్మకు రూ.32,000, వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఎస్‌కే.లతీఫ్‌కు రూ.44,000ల చొప్పున మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, ఈరేటి అంజయ్య, ఈదుల కిరణ్, బండగొర్ల ఎల్లయ్య, బిళ్ల సత్తిరెడ్డి, మంచినీళ్ల మహేందర్, తీగుల్ల యాదగిరి, పేరాల నవీన్, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



పెన్‌పహాడ్ : అనంతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి



ఆత్మకూర్ (ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో ఐకేపీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

పెన్‌పహాడ్ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాంపతి, తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. బుధవారం వారు మండల పరిధిలోని అనంతారం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి నిబంధనల మేరకు త్వరితగతిన కాంటాలు నిర్వహించి బస్తాలను ఎగుమతి చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణసందీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ జరపాలి

ఆత్మకూర్ (ఎస్) : ధాన్యం కొనుగోళ్లలో అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే మంత్రి జగదీశ్‌రెడ్డి, మిల్లర్లు కుమ్మక్కై, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్నారని, అక్రమాలపై వెంటనే విచారణ జరపాలని బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, జిల్లా నాయకులు పాటి కరుణాకర్‌రెడ్డి, పందిరి మాధవరెడ్డి, తండు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

మునగాల : యువత, విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని బరాఖత్‌గూడెం సర్పంచ్ కొప్పుల వీరమ్మ కోరారు. బుధవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు అశోక్ ఏర్పాటు చేసిన ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ఓరుగంటి రవి, మాజీ సర్పంచ్ నరాల రుక్మారావు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

చిలుకూరు : చిలుకూరులో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ మరిచిందని అన్నారు. నిరుద్యోగ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయనున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి సాహెబ్ అలీ, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అనంతుల రాము, కడారు మధు, బాలెబోయిన మహేష్, కాసాని అంజిబాబు, మండవ అచ్చయ్య, నాగేశ్వరరావు, శ్రీను, ఎల్లయ్య, జాన్‌పాషా, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో జెండా ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు